Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 263 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :263 | శనివారం 20 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774



## ఏమిటీ రాక్షసత్వం?

- మెడికల్ కాలేజీలను అమ్మేస్తుంటే ప్రశ్నించకూడదా?: వైఎస్ జగన్
- ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా?
- వైఎస్సార్‌సీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు?
- లాఠీచార్జ్‌లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు?"
- ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా?
- మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా?

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? అంటూ చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఛలో మెడికల్ కాలేజీ' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం చేయటంపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. "చంద్రబాబూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల - మిగతా 3లో

## రాయలసీమకు

# రతనాల సీమగా మారుస్తాం

- వేరుశనగ వేస్తే ఒకప్పుడు ఖర్చు కూడా రాని పరిస్థితి
- ప్రస్తుతం పుష్కలంగా పంటలు పండుతున్నాయ్
- ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం
- కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశాం
- నీటి సమర్థ నిర్వహణ అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాయలసీమ ప్రాంతంలో వేరు శనగ విత్తనాలు వేస్తే ఖర్చు కూడా రాని పరిస్థితి ఉండేది. నష్ట పోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం. ఇప్పుడు ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇవ్వడంతో సస్యశ్యామలంగా తయారవుతోంది. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నీటి సమర్థ నిర్వహణ అంశంపై శుక్రారం అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు, నల్గొండ జిల్లాల్లోనూ తీవ్రమైన నీటి కొరత ఉండేది. శ్రీశైలం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఎత్తిపోతల ఏర్పాటు చేసి నీళ్లు ఇచ్చాం. హంద్రీ నీవా ద్వారా కుప్పం వరకు నీటిని తీసుకెళ్లాం. దేశంలో నదుల అనుసంధానం చేస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందని చెబితే సురేశ్ ప్రభు నేతత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో ఇంట్రా లింకింగ్ ఆఫ్ రివర్స్ చేపడతారు... ఆ తర్వాత గంగా కావేరిని అనుసంధానించే ప్రక్రియ చేపడతారు. అందుకే దేశంలో తొలిసారిగా - మిగతా 3లో



## నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

- మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా?
- ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా?
- ప్రధాని మోదీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం.
- మలేసియా వేదికగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు



## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే

- "అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది
- అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది
- ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు
- ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాం"



# భారత్ దాడి నిజమే

- కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడి
- తాజాగా లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) వంతు
- భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం
- ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పాకిస్థాన్

# ప్లాస్టిక్ నిషేధిస్తాం

- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- శాసనసభలో డిప్యూటీ సీఎం పవన్
- పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు
- రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం
- వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి.
- కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం ఉందని.. క్షేత్రస్థాయిలో అది సరిగా అమలు జరగడం లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి చాలా నష్టం జరుగుతోంది. అసెంబ్లీలో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు జరగడం లేదు. ఫ్లెక్సీలను కూడా నిషేధించాలి. కానీ.. చాలా మంది ఉపాధి కోల్పోతారని ఆలోచిస్తున్నాం. బయోడీగ్రేడబుల్ - మిగతా 3లో



## పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాక్

- బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా ప్రకటించాలన్న అభ్యర్థనను అడ్డుకున్న అగ్రరాజ్యం
- పలు ఉగ్రవాద గ్రూపులు ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి
- ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఉద్భవిస్తున్న ఉగ్రవాదం పాక్ ప్రాథమిక జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన
- తమ అభ్యర్థన మేరకు ఆ ఉగ్రసంస్థలపై తగిన చర్యలు

## పశువైద్యుల నియామక భర్తీని

# పాతరేసిన వైసీపీ

- 2017, 2018 కాలంలో చంద్రబాబు చొరవతో స్థానాలను భర్తీ చేశామన్న మంత్రి అచ్చెన్నాయుడు
- గత ఐదేళ్లలో పశుసంవర్ధక శాఖ అభివృద్ధి కుంటుపడిందని మండిపాటు
- పశువైద్య విద్యార్థుల స్టైఫండ్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిది
- రాష్ట్రంలో పాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదు.. గ్రామ స్థాయిలో వెటర్నరీ అసిస్టెంట్లు సేవలందిస్తున్నారు
- త్వరలోనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ప్రణాళిక
- పశుపోషణ ద్వారా మెరుగైన ఆర్థిక జీవితం సాధ్యమవుతుందని వెల్లడించిన మంత్రి అచ్చెన్న

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ 2014-2019 సమయంలో సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి, ఎలా రిక్రూట్ చేయాలనేది ఆర్థిక శాఖకు నివేదిక అందచేశామని, - మిగతా 3లో





## అమెరికాలో మాంద్యం ముప్పు

- ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది.
- ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం
- వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు
- కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరుగుతోంది.

## టిడిపి కుప్పం మండల అధ్యక్షుడు
# రాజగోపాల్‌కు సన్మానం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 19:**
టిడిపి కుప్పం మండల అధ్యక్షుడిగా రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్ నియమితులయ్యారు. ఇటీవల కుప్పం అధ్యక్ష పదవులకు సంబంధించి ఆ పార్టీ ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరించింది. ఈ నేపథ్యంలో రాజగోపాల్‌కు అధ్యక్ష పదవి కట్టబెట్టింది. ఈ సందర్భంగా కుప్పం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రాజగోపాల్‌కు మైనార్టీ నేతలు రిజ్వాన్, అక్మల్, అబ్దుల్ గఫార్, షాయాదూ, రియాజుద్దీన్, ఇమ్రాన్, హైదర్ అలీలు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

## నూతన టిడిపి అధ్యక్షులకు
# శుభాకాంక్షలు తెలియజేసిన
### మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**




కుప్పంనియోజకవర్గం నుండి నూతనంగా ఎన్నికైన నాలుగు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన కుప్పం రూరల్ అధ్యక్షుడు రాజగోపాల్, కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, గుడిపల్లిమండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, శాంతిపురం మండలం అధ్యక్షుడు ఎన్ ఉదయ్‌కుమార్, రామకుప్పం మండల అధ్యక్షుడు వెంకటరమణలను మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, కుప్పం టిడిపి పార్టీ కార్యాలయంలో కలిసి అభినందించి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలను సమన్వయం చేసుకొని రాబోవు సంస్థాగత ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లక్ష ఓట్లుమెజారిటీ లక్ష్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రాబోవు స్థానిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో టిడిపి కైవసం చేసుకోవాలని తెలిపారు.

## బాల్య వివాహాల నివారణకు
# పర్యవేక్షణ కమిటీ సమావేశం




**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
కుప్పం పట్టణంలోని సచివాలయం మూడులో బాల్య వివాహ నిషేధ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ జాకీర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయడం వల్ల నష్టాలతో పాటు చట్టపరంగా తీసుకునే చర్యల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. బాల్య వివాహాలు నిలుపుదల చేసినపుడు వారిని పునరావాస కేంద్రాలకు తరలించి కౌన్సెలింగ్ చేయాలన్నారు. తర్వాత వారు చదువుకునేలా అవకాశం కల్పించడం, నైపుణ్యాబి, వృద్ధి కేంద్రాల్లో చేర్పించి వృత్తి నైపుణ్యం పెంచుకుని స్వయం ఉపా పొందేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృధాగా పోతున్న వర్షపు నీటిని చెరువులకు మళ్లింపు..
## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఎం రంగనాథ్.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
వీ.కోట మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కొన్ని చెరువులు నిండి వృధాగా తమిళనాడు రాష్ట్రంవైపు అడవి పాలు అవుతున్న వర్షపు నీటిని గుర్తించి, స్థానిక శాసన సభ్యులు అమర్నాథరెడ్డి సహకారంతో ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్ల సలహాతో వృధాగా పోతున్న వర్షపునీటిని జెసిబియంత్రాలు ఉపయోగించి అందుబాటులో ఉన్నటువంటి చెరువులకు మళ్లించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ఏ ఎమ్ రంగనాథ్ స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైన దుర్గామాత ఆలయం



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
వి కోట పట్టణం దుర్గా నగర్‌లో వెలసి ఉండు శ్రీదుర్గా మాతఆలయం 14వ సంవత్సర బ్రహ్మోత్సవాలు గాను ఆలయ నిర్వాహకులు సర్వం సిద్ధం చేసినారు. ఇందులో భాగంగా ఆలయానికి పెయిం టింగులు పూర్తి చేసి విద్యుత్ దీప కాంతులను అమర్చినారు. ఈనెల 22వ తేదీ సోమవారం నుండి జరగబోవు బ్రహ్మోత్స వాలకు గాను విస్తృతంగా ఆహ్వాన పత్రికలు పంచుతున్నారు.

# కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
ప్రజలఆరోగ్య పరిరక్షణను ప్రథమ బాధ్యతగా భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తరపున, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లి ప్రాంతంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిఈఎస్ ఆసుపత్రి వారి సహకారంతో జరిగిన ఈ శిబిరాన్ని స్థానిక యూనిట్ ఇన్చార్జి మణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్లస్టర్‌కో ఇన్చార్జి తిరుమగళ్, యూనిట్ కో ఇన్చార్జి వేలు, కౌన్సిలర్ కస్తూరి వేలు, ఏఎంసి డైరెక్టర్ ఇర్ఫాన్, స్థానిక పార్టీ అధ్యక్షులు భాస్కర్, అల్లా బకాష్, సాయి, ఎస్టి సెల్ అధ్యక్షులు సోమశేఖర్, డీకేపల్లి మాజీ వైస్ ప్రెసి డెంట్ సోమశేఖర్ తదితరులు హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. పిఈఎస్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శిబిరంలో పాల్గొని ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేసి అవసంˇమైన మందులు అందించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకుని లబ్ధి పొందారు. వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంత ప్రజలకు ఈ తరహా ఉచి త వైద్య శిబిరాలు మేలు చేస్తాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# షెడ్యూల్డ్ తెగల వారికి పూర్తి స్థాయి సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు ఎంపీడీవో

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 19:**
జిల్లా ఉన్నత అధికారుల ఆదేశముల మేరకు గుంజార్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గల నక్కనపల్లె గ్రామంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల వారికి కావలసిన సౌకర్యాలను గుర్తించడములో భాగంగా శుక్రవారం నక్కనపల్లె గ్రామంలో ఎంపీడీవో ఏపీఆర్ కుమార్, తహశిల్దారు శివయ్య, మండలములోని వివిధ శాఖల మండల అధికారులు పర్యటించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశముల మేరకు నక్కనపల్లె గ్రామంలో నివశిస్తున్న షెడ్యూల్డ్ తెగల వారికి వ్యక్తిగత, సామాజిక అవసరములను తెలుసుకొనుటకు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ పరిశీలనలో నక్కనపల్లె గ్రామస్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి షెడ్యూల్డ్ తెగల వారు నివశిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. అలాగే మండలములో ఇదివరకే శివరామపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒడ్డువంక గ్రామంలో నివశిస్తున్న షెడ్యూల్డ్ తెగల వారికి కావలసిన అన్ని వ్యక్తిగత అవసరాలైన రేషన్ కార్డు,ఆధార్ కార్డు,హెల్త్ కార్డు,జనన,మరణ ధృవ పత్రములు, హౌసింగ్ నిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్లు, దీపం గ్యాస్ మంజూరు తదితరములు సమకూర్చినట్లు అలాగే



సామాజిక అవసరములైన త్రాగునీటి సరఫరా,సిమెంటు రోడ్లు తదితర వసతులు సమకూర్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఇదే విధముగా ఈ నక్కనపల్లె గ్రామంలో నివశిస్తున్న షెడ్యూల్డ్ తెగల వారికి కూడా ప్రభుత్వం తరపున వ్యక్తిగత మరియు సామాజిక వసతులు సమకూర్చుటకు ప్రణాళికలు తయారు, చేసి ఉన్నత అధికారులకు పంపుతామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఇ.విజయరామిరెడ్డి, ప్రజా ప్రతినిధులు శ్రీరాములు రెడ్డి, మురుగేష్, కార్తీక్, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆదర్శ్,రవితేజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తా
# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**



గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యా ణ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు హామీ ఇచ్చారు. శుక్రవారం విజయవాడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి సత్కరించారు. అనంతరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధిలో చాలా వెనకబడింది. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి మీరు నిధులు అందించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కోరారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... గంగా ధర్ నెల్లూరు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతుకు డ్రైనేజీ సిసి రోడ్లు పంచాయితీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అలాగే చిత్తూరు తర్చూరు, ఎక్స్ప్రెస్ హైవే పక్కన మూడు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, తెలపడంతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్,ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు.

# రెండు రోజూలుగా భారీ వర్షం
### పొర్లి పొంగుతున్న గంగమ్మ ఏరు.. భీమనేరు..
### రైతుల అవస్థల పై దృష్టి సారించాలి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి.




**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
వీ.కోట మండలములో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎటు చూసినా వాగులు, వంకలు, ఏర్లు పొంగిపొర్లుతున్నాయి, ఈ నేపథ్యంలో చిన్న చిన్న చెరువులు కూడా మరువలు వెళ్లినాయి. ఈ వర్షం నీరంతా ఏకమై భీమనేరు, గంగమ్మ ఏరులో ప్రవహిస్తున్న నేపథ్యంలో కుంబార్ల పల్లి పంచాయతీలోని మూడు గ్రామాల రైతులు, ప్రక్క పంచాయతీ కు చెందిన రైతులు వారి వారి పొలాల్లోనికి వెళ్లడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షపు నీరు ప్రవాహాన్ని చూసి దాటలేకపోతున్నారు. కావున ఎన్నికల సమయంలో పలమనేరు శాసన సభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా గంగమ్మ ఏరుపై బ్రిడ్జ్ నిర్మిస్తామని హామీ ఇచ్చినారు. కావున ఈ ఏరుపై శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, ఏఎంసీ మార్కెట్ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ గోడౌన్స్ డైరెక్టర్, స్థానిక కుంబార్లపల్లి పంచాయతీకు చెందిన ఏ ఎమ్ రంగనాథ్‌లు చొరవ తీసుకొని బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తమ అవస్థలకు మోక్షం కల్పించాలని పంచాయతీ రైతులు మూకమ్మడిగా కోరుతున్నారు.

## డ్రైనేజ్ లోపాల బారిన రేణిగుంట రైల్వే స్టేషన్ ప్రాంగణం
### ప్రయాణికులకు నానా ఇబ్బందులు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19 :**
రేణిగుంట రైల్వే స్టేషన్ పరిసరాలు వర్షం మొదలైతేనే వాగులను తలపిస్తున్నాయి. స్వల్పవర్షం కురిసిన స్టేషన్ ప్రాంగణంలో నీరునిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పలు మార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు గణనీయమైన చర్యలు జరగలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టేషన్ ప్రాంగణంలో నీరునిల్వ ఉండటమే కాకుండా, దుర్వాసనతో పాటు దోమల సమస్యలు కూడాపెరిగిపోతున్నాయని ప్రయాణికులు అంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిలియన్ల రూపాయలతో స్టేషన్ అభివృద్ధిపనులు చేపట్టినా, ప్రాథ మిక సౌకర్యాల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కనబడుతోందని వారు మండి పడుతున్నారు. రైల్వే స్టేషన్ దేశం నలుమూలల నుంచి వచ్చే ప్రయాణికులకు ఒక రేణిగుంట రైల్వే స్టేషన్ ఒక ముఖచిత్రం.కానీ రేణిగుంట స్టేషన్ మాత్రం వర్షం పడితే వాగుగా మారిపో తుంది. వెంటనే శాశ్వత పరిష్కారం తీసుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రేణిగుంట దస్తావేజు రచయితల పెన్‌డౌన్ నిరసన



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్19 :**
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న డాక్యుమెంట్ రైటర్స్ ఆందోళనలో భాగంగా, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట శుక్రవారం రచయితలు పెన్‌డౌన్ చేసి నిరసన తెలిపారు. ఆధార్ ఓటీపీ, స్థానిక సంస్థల డేటాబేస్, ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్‌లో తరచూ తలెత్తుతున్న లోపాల కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కష్టతరమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల వల్ల ప్రజలు గంటల కొద్దీ కార్యాలయాల వద్ద కాలం వృథా చేసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే మార్పులు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మరింత ఉధృతం చేయాలని హెచ్చరించారు. అదనంగా శుక్రవారం,శనివారాల్లో పూర్తిగా సేవలు నిలిపివేస్తామని స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాన్ని రద్దుచేయాలి అని డిమాండ్ చేసిన వైసిపినాయకులు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాన్ని రద్దుచేయాలి, అని డిమాండ్ చేస్తూ మదనపల్లి మెడికల్ కాలేజీ వద్దనిరసన కార్యక్రమంలో పాల్గొన్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ యువత అధ్యక్షులు కిషోర్ రెడ్డి, వెదురుకుప్పం మండలం యువత అధ్యక్షులు గణపతి రెడ్డి, నాయకులు రాజేంద్ర రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# రాయలసీమకు రతనాల సీమగా మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

నదుల అనుసంధానాన్ని చేపట్టిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. మొత్తం ఐదేళ్లలో రూ. 60 వేల కోట్లను జలవనరుల శాఖకు ఖర్చు చేస్తాం. 94 శాతం రిజర్వాయర్లలో నీళ్లు నింపిన జలవనరుల శాఖకు అభినందనలు.

డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి

నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. "పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. 1040 టీఎంసీల నీళ్లు ప్రస్తుతం నిల్వ ఉన్నాయి. తుంగభద్ర లాంటి ప్రాజెక్టుల్లో గేట్లు కొట్టుకు పోయాయి. వాటర్ యూజర్స్ కమిటీలకు కూడా కూటమి అధికారంలోకి వచ్చాకే ఎన్నికలు నిర్వహించి ప్రతినిధుల్ని నియమించాం. రాష్ట్రంలో భూగర్భ జలాలను కూడా పెంచడానికి చర్యలు చేపట్టాం. ఈసారి 2.1 శాతం వర్షపాతం తక్కువగా పడింది. గతంతో పోలిస్తే 1.5 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం 8.43 మీటర్ల మేర భూగర్భజలాలు ఉన్నాయి. 697



టీఎంసీల నీరు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే నిల్వలు పెరిగాయి. భూమినే జలాశయంగా మార్చుకోవాలి. సమర్థ నీటి నిర్వహణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులను నింపడం, భూగర్భజలాలను రీఛార్జి చేసుకోవాలి. గతంలో కొండలు, అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్ లు తవ్వించాం. ఫాం పాండ్స్ ఏర్పాటు చేసుకోవటం లాంటి ప్రక్రియలు చేపట్టాలి. నీటిని సమర్థవంతంగా మేనేజ్ చేసుకుంటే కరవు అనే మాట రాష్ట్రంలో ఉండదు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత కూటమి తీసుకుంటుంది. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. జూన్ 2 తేదీ కంటే ముందే 7 ముంపు మండలాలను కలపాలని ప్రధానిని కోరాను. పార్లమెంటు సమావేశాని కంటే ముందు ముంపు మండలాలు కలుపుతూ ఆర్డినెన్సును తెచ్చాం. ఆ నిర్ణయంతోనే పోలవరం ప్రాజెక్టు ముందుకు వెళ్లింది. భూసేకరణ, కాంట్రాక్టుల వివాదాలు, కుడి కాలువ లాంటి సమస్యలను దాటుకుని 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశాం. స్పెల్ వే, స్పిల్ ఛానల్, గేట్లు, కాఫర్ డ్యామ్ పనులు, కుడి కాలువ పనులు వందశాతం పూర్తి చేశాం. 2019%–%24 మధ్య పోలవరం ప్రాజెక్టులో చేసిన పనులు 3.84 శాతం మాత్రమే. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లిస్తాం. గతంలో రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ ను నిర్మించాం. గత పాలకుల అసమర్థ పాలన వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకు పోయింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని కేంద్ర జలసంఘం చెప్పినా గత పాలకులు వినలేదు. 2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనుల్ని రూ. 960 కోట్లతో టెండర్లు పిలిచాం. దీనిని పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీళ్లిస్తాం. రూ.894 కోట్ల నిధులు నిర్వాసితులకు నిధులు ఇచ్చాం. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 439 టీఎంసీల నీటిని కష్ణా డెల్టాకు తరలించాం. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం. గత ప్రభుత్వంలో పట్టిసీమ ఎత్తిపోతలను వినియోగించలేదు. సీబీఎన్ కు పేరు రాకూడదనే ప్రజాధనంతో కట్టిన పట్టిసీమను వాడకుండా వదిలేశారు. ప్రజావేదికను కూల్చేసి విధ్వంసంతో పాలన ప్రారంభించారు. 1987లో ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల నీటిని తరలించి చిట్టచివరి ప్రాంతానికి తీసుకెళ్లాం. వందరోజుల్లోనే రూ. 3800 కోట్లను మంజూరు చేసి 3850 క్యూసెక్కుల నీటిని పారిస్తున్నాం. పులివెందుల చెరువుకు కూడా నీటిని కూటమి ప్రభుత్వమే ఇస్తోంది. హంద్రీనీవాపై ఇప్పటి వరకూ రూ.13 వేల కోట్ల రూపాయల మేర ఖర్చు పెట్టాం. 40 టీఎంసీల మేర నీటిని తరలించుకోవచ్చు. 468 చెరువులను నింపే ప్రయత్నం చేస్తున్నాం. రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలోనూ నీటిని నింపేలా ప్రణాళికలు చేసుకున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

# ఎట్టకేలకు మౌనం వీడిన ధర్మాన

**శ్రీకాకుళం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయినట్లు సంకేతాలు పంపించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ధర్మాన ప్రసాదరావు పెద్దగా కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ లో ఉన్నారా? లేదా? అన్న అనుమానం కూడా కలిగింది. ఒకానొక దశలో ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం నడిచింది. ముఖ్యంగా జనసేనలో చేరుతారని టాక్ నడిచింది. కానీ 15 నెలలు అవుతున్న ఆయన రాజకీయ నిర్ణయంలో ఎటువంటి సంచలనాలు నమోదు కాలేదు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు ధర్మాన ప్రసాదరావు. ఈ తరుణంలో ఆయన మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని స్పష్టమైంది. ఉమ్మడి ఏపీ లోనే సీనియర్ మోస్ట్ లీడర్ ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించారు. యువజన కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇచ్చారు. తొలుత సర్పంచ్ గా, తరువాత ఎంపీపీగా, అటు తరువాత ఎమ్మెల్యేగా గెలిచి సుదీర్ఘకాలం మంత్రిగా కూడా వ్యవహరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయన ప్రధాన అనుచరుడిగా వ్యవహరించారు. 2004 నుంచి 2014 వరకు సుదీర్ఘకాలం మంత్రిగా ఉండేవారు. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీని వీడారు జగన్ మోహన్ రెడ్డి. ఆ సమయంలో జగన్ వైఖరిని వ్యతిరేకించారు ధర్మాన ప్రసాదరావు. ఒకానొక సమయంలో జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు. కానీ 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. దీంతో జగన్మోహన్ రెడ్డి గత్యంతరం లేని స్థితిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.2014 ఎన్నికల కు ముందు వైసీపీలోచేరారు ధర్మాన ప్రసాదరావు. అప్పటికే ఆయన సోదరుడు కృష్ణదాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో



యాక్టివ్ రోల్ ప్లే చేస్తూ వచ్చారు. అప్పటివరకు జగన్ వైఖరిని వ్యతిరేకించిన ధర్మాన ప్రసాదరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఆ ప్రభావం 2014 ఎన్నికల్లో పడింది. ధర్మాన సోదరులు ఇద్దరూ ఓడిపోయారు. అయితే ధర్మాన తన శక్తి యుక్తులను ఉపయోగించి 2019లో శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారు. వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి ఖాయమని అంచనా వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ధర్మాన ప్రసాదరావు సోదరుడు కృష్ణ దాస్ కు మంత్రి పదవి ఇచ్చారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. విస్తరణలో చోటిచ్చేసరికి మళ్ళీ యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు.2024 ఎన్నికల్లో తన రాజకీయ జీవితంలో ఎదురుకాని ఓటమి ధర్మాన ప్రసాదరావుకు ఎదురయ్యింది. టిడిపి అభ్యర్థిగా ఓ సామాన్య సర్పంచ్ బరిలో దిగగా.. 52 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు ధర్మాన ప్రసాదరావు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే తనకు భవిష్యత్తు ఉండదని భావించారు. తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే జనసేనలో చేరడం ఉత్తమం అని భావించారు. ఒకానొక దశలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరుతారని.. రాజ్యసభ పదవి ఆఫర్ వచ్చిందని ప్రచారం నడిచింది. అయితే కూటమి పార్టీల నుంచి సానుకూలత లేకపోవడంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగేందుకు దాదాపు సిద్ధపడినట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా కూటమి ప్రభుత్వంపై ధర్మాన విమర్శలు చూస్తుంటే ఆయన వైసీపీలో యాక్టివ్ అయినట్టు కనిపిస్తోంది. మరి చూడాలి ధర్మాన వ్యవహార శైలి మున్ముందు ఎలా ఉండబోతుందో..

# కర్నూలులో గోల్డ్ మైన్
## ఆ గ్రామాలు.. బంగారం

దేశంలోనే మొట్టమొదటి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ఆంధ్రప్రదేశ్‌లోనే త్వరలో అందుబాటులోకి రానున్నాయి. త్వరలోనే ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు ఆ బంగారు గనిని నిర్వహిస్తున్న సంస్థ వెల్లడించింది. మొదట తక్కువ స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించి.. ఆ తర్వాత దాన్ని భారీగా పెంచనున్నట్లు సదరు సంస్థ తెలిపింది. ఈ బంగారు గని పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. దేశ బంగారం అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం కాస్త తగ్గుతుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బంగారం అంటే భారత్‌లో కేవలం ఒంటిపై వేసుకునే ఆభరణాలుగా మాత్రమే కాకుండా.. అదో ఆస్తిగా కూడా భావిస్తారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో బంగారానికి అత్యంత ప్రాధాన్యత కూడా ఉంటుంది. అందుకే భారతీయులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తారు. వాటిని అవసరమైన సమయాల్లో తాకట్టు పెట్టి.. డబ్బును తీసుకుంటారు. అయితే ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా ఎక్కువగా బంగారాన్ని భారత్ వినియోగిస్తున్నా.. ఉత్పత్తిలో మాత్రం చాలా వెనకబడి ఉంది.

ఇక మన దేశం.. విదేశాల నుంచి చమురు తర్వాత అత్యంత ఎక్కువగా దిగుమతి చేసుకునేది బంగారమే కావడం గమనార్హం. అయితే తాజాగా భారత్‌లోనే తొలి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీయనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిదిరాయి గ్రామాల్లో ఉన్న ఈ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీసే ప్రాజెక్టును డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (డీజీఎంఎల్) నిర్వహిస్తోంది. ఈ సంస్థ త్వరలోనే ఆ ప్రాంతంలో బంగారం ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఈ గని దేశం బంగారు ఉత్పత్తిని గణనీయంగా పెంచనుందని నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం ఏటా భారత్ సుమారు వెయ్యి టన్నుల బంగారాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. చమురు తర్వాత బంగారం దేశంలో అత్యధికంగా దిగుమతి అయ్యే వస్తువు కావడం విశేషం. ప్రస్తుతం భారత్ మొత్తం బంగారు ఉత్పత్తి కేవలం 1.5 టన్నులు మాత్రమే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే జొన్నగిరి బంగారు గని పూర్తిస్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడం భారత్‌కు బంగారం విషయంలో ఒక కీలక ముందడుగుగా మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.ఇక ఈ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్న జియోమైసోర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌లో డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థకు వాటా ఉంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు ఇప్పటికే లభించాయని.. రాష్ట్ర అనుమతులు కూడా కోరుతున్నట్లు డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ ఎండీ హనుమ ప్రసాద్ గురువారం వెల్లడించారు. ఇక ఈ గనిని ప్రారంభించిన తర్వాత తొలి దశలో.. ఏటా సుమారు 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయనున్నట్లు అంచనా వేస్తున్నారు.

## ఏమిటీ రాక్షసత్వం.

-మొదటిపేజీ తరువాయి

ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరపున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైఎస్సార్‌సీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్‌లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. "మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరపున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం.

..మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణ కోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితో పాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసన మండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయి" అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## ప్లాస్టిక్ నిషేధిస్తాం


-మొదటిపేజీ తరువాయి

ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చ జరగాలి. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు. కాలుష్య నియంత్రణ స్థానిక సంస్థలతో సంబంధమున్న అంశం. పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు. రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి. కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా. రాంకీపై నిర్ణయం తీసుకుంటే గత ప్రభుత్వంలా కక్ష సాధింపు అనే ప్రచారం జరిగే ప్రమాదముంది. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం మా ఉద్దేశం కాదు.. కూర్చోబెట్టి సమస్యను చెబుతాం. గతం ప్రభుత్వంలా ఇప్పుడు జరగదు అని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు. కాలుష్య నియంత్రణ స్థానిక సంస్థలతో సంబంధమున్న అంశం. పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు. రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి. కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా. రాంకీపై నిర్ణయం తీసుకుంటే గత ప్రభుత్వంలా కక్ష సాధింపు అనే ప్రచారం జరిగే ప్రమాదముంది. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం మా ఉద్దేశం కాదు.. కూర్చోబెట్టి సమస్యను చెబుతాం. గతం ప్రభుత్వంలా ఇప్పుడు జరగదు" అని పవన్ అన్నారు.

ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు. కాలుష్య నియంత్రణ స్థానిక సంస్థలతో సంబంధమున్న అంశం. పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు. రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి. కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా. రాంకీపై నిర్ణయం తీసుకుంటే గత ప్రభుత్వంలా కక్ష సాధింపు అనే ప్రచారం జరిగే ప్రమాదముంది. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం మా ఉద్దేశం కాదు.. కూర్చోబెట్టి సమస్యను చెబుతాం. గతం ప్రభుత్వంలా ఇప్పుడు జరగదు" అని పవన్ అన్నారు.

## పశువైద్యుల నియామక భర్తీని పాతరేసిన వైసీపీ

-మొదటిపేజీ తరువాయి



ఆదేశాలు రాగానే ఖాళీగా ఉన్నటువంటి పశు వైద్య డాక్టర్ల పోస్టులకు నోటీఫేకషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. అప్పటివరకు రాష్ట్రంలో పశువైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొకూడదని ప్రత్యాహ్నాయంగా గ్రామస్థాయిలో దాదాపుగా 6137 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ చే వైద్యసేవలు అందచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పశు వైద్యుడు లేడనే మాట రాకుండా, పశు వైద్యానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేశామని, ప్రస్తుతానికైతే ఏ సమస్య లేకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు. పశుసంవర్ధక సహాయకులు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో చురుగ్గా పనిచేస్తున్నారని, అందుబాటులో ఉన్న పశువైద్యుల సాంకేతిక మద్దతుతో సేవలు అందిస్తున్నారని అన్నారు.

**వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల ఖాళీలు భర్తీకి ప్రణాళిక**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల 293 ఖాళీలు భర్తీ చేసేందుకు 258 పోస్టులను నిర్ధారించి ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 24.84 కోట్లతో ప్రతిపాదనలు సత్వరమే చేపట్టాలని ఆర్థిక శాఖకు తెలియజేశామని, ఆదేశాలు రాగానే రిక్రూట్మెంట్ చేస్తామని అన్నారు. అదేవిధంగా తిరుపతిలోని వెంకటేశ్వర పశువైద్యశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ , పీజీ, పిహెచ్డి విద్యార్థులకు అందచేసే స్టైఫండ్ చివరిసారిగా 2013 వ సంవత్సరంలో పెంచడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత కూటమి ప్రభుత్వంలోనే ఇటీవలే ఈ మూడు విద్యార్థులకు స్టైఫండ్ కూడా పెంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం యూజీ విద్యార్థులకు 7000 నుంచి 10,500 , పీజీ వాళ్లకు 9000 నుండి 13,500 , పీహెచ్డీ వాళ్లకి 10,000 నుండి 15,000 రూపాయలకు పెంచి వారి చదువుకి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని పశువైద్యశాలలు మరమ్మత్తులకు గురయ్యాయని, కొన్ని చోట్ల ప్రైవేట్ బిల్డింగులలో హాస్పిటల్స్ నిర్వహిస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. ఆధునీకరణ చేయాల్సిన పశు హాస్పిటల్స్ ఎన్నో గుర్తించి, 434 పశు హాస్పిటల్స్ కి భవనాలు అవసరమని ఇందుకు ఆర్ ఐ డీఎఫ్ కింద, నాబార్డ్ కి ప్రతిపాదనలు పంపించామని, త్వరితగతిన అనుమతులు పొంది పనులు పూర్తిచేస్తామని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలంలో పశువులు వింత వ్యాధితో చనిపోతున్నాయన్న సమాచారం తెలిసిన వెంటనే అప్రమత్తమై అధికార యంత్రాంగంతో మాట్లాడామని, 7 పశువులు చనిపోయాయని, సాంపిల్స్ కలెక్ట్ చేసామని తెలిపారు. వ్యాధి ఎలా సోకుతుందో అందుకు కారణాలు అన్వేషించి నివారణ చర్యలు చేపడతామని మంత్రి అచ్చెన్న హామీ ఇచ్చారు. 2014–2019 సమమంలో 3 నెలలకొకసారి పశు వులకు ఇచ్చే వ్యాక్సిన్ ను, ప్రతి నెల గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలు, దాణా అందచేత వైసీపీ హయాంలో నిలిపివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక మళ్లీ ఈ సదుపాయాలను పాడి రైతులకు అందచేస్తూ పాడిపరిశ్రమ అభివృద్ధిని గాడిన పెడుతున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రతి కుటుంబం పశుపోషణను ప్రోత్సహించాలని దాని వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



## కృష్ణాపురం జలాశయంనీ పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
కార్వేటి నగరం మండలం కృష్ణాపురం జలాశయనీ ఇరిగేషన్ ఈ ఈ మురళి కుమార్ శుక్రవారం పరిశీలించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి కృష్ణాపురం జలాశయానికి నీటిమట్టం పెరుగుతున్నదని ఇలాగే వర్షం కురిస్తే నీటిమట్టం పెరిగి గేటు ద్వారా నీరు, విడుదల చేయాల్సి ఉంటుందని కావున ఎస్ఆర్‌పురం కార్వేటినగరం మండల ప్రజలు కుశస్థలి నదిలోకి ఎవరు రాకుండా చూసే విధంగా అధికారులు ప్రజలకు తెలియజేయాలని ఇరిగేషన్ ఈఈ మురళి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వరప్రసాద్ రెడ్డి ఏఈ భాస్కర్ రాజు ప్రాజెక్ట్ చైర్మన్ అన్నామలై ఎమ్మెల్యే డాక్టర్ సోదరుడు రాజా, గోపిశెట్టిపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

### కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ డైరక్టర్‌గా
## పదోన్నతి పొందిన సూపరిండెంట్






**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు కార్యాలయ విభాగం సూపరిండెంట్‌గా పనిచేస్తున్న విఎం శ్రీధర్ ఇటీవల పదోన్నతి పొంది ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నందు అసిస్టెంట్ డైరెక్టర్ బాధ్యతలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రధాన ఆచార్యులు డాకెవి చిదంబరం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో సంవత్సరం పాటు కార్యాలయ భాగంలో అనేకమైన సేవలను అందించి అత్యుత్తమ పదవి పొందిన వి.ఎం శ్రీధర్ గారికి అభినందనలు తెలియజేస్తూ అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ వి నారాయణమూర్తి, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ ఎల్ బి ప్రదీప్ కుమార్, డా. సి రాజ్యలక్ష్మి డా. కే మాధవి డా. చంద్రబాబు సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, జగదీష్, కోమతి, నవీన్ కుమార్ తదితరులు అధ్యాపక అధ్యాపకేత్రర బృందం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మెగా ఉచిత కంటి పరీక్షా శిబిరం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**



సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో బెంగ ళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఈనెల 21వ తేదీ ఆదివారం ప్రభుత్వ బాలుర హైస్కూ ల్ నందు ఉచిత ఉచిత కంటిపరీక్ష నిర్వహించబడును. ఈ శిబిరంలో కంటికిసంబం ధించిన రోగులు, ప్రజలు, తమ కంటి సమస్యలకు ఉచితంగా పరీక్షలతో పాటుఅవసరం ఉన్నవారికి కాంట్రాక్టు లెన్స్ ఉంచి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడును. ఉచిత కంటి ఆపరేషన్‌తో పాటు భోజన వసతి, ప్రయాణ ఖర్చులు అన్నీ ఉచితమే. బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించబడును ప్రజలు కంటి రోగులు ఈ అవకాశ ము సద్వినియోగం చేసుకోవాలని కోరి ప్రార్థిస్తున్నాను. వివరాలకు జగదీష్ బాబు సాయి మాత సేవ ట్రస్టు కుప్పం 9391833 999

### సోలార్ ఎల్ఈడి లైట్లను ప్రారంభించిన
## ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదల పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ లైట్లు ఏర్పాటు చేయబడ్డాయి. సోలార్ ఎల్ఈడి లైట్ల వలన గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో వెలుగు సౌకర్యం అందించడంతో పాటు, అధికంగా విద్యుత్ పొదుపు కూడా జరుగుతుంది. పర్యావరణ హితంగా ఉండే ఈ లైట్లు భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా నిలుస్తాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, రెస్కో కమిటీ చైర్మన్ ప్రతాప్ మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, టిటిడి బోర్డు మెంబర్ శాంతారావు, రెస్కో వైస్ చైర్మన్, రెస్కో డైరెక్టర్స్ కుప్పం మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ మెంబర్ రాజ్ కుమార్, బీజేపీ ఇంచార్జీ తులసినాథ్, రెస్కోఎండి, మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొని లైట్లను ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ, ముఖ్యమంత్రి సూచిస్తున్న ప్రతి పథకం కుప్పం అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను అభినందించారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక పూజలు



**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

### పిల్లల్లో స్థూలకాయ నివారణకు
## చక్కెర నూనె వాడకం తగ్గించాలి



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 19:**
పిల్లల్లో స్థూల కాయం నివారణకు చక్కెర నూనె వాడకం తగ్గించాలని పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీదేవి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు అంగనవాడి కేంద్రం-3,బాలి రెడ్డి గారి పల్లెలో శుక్రవారం ఎనిదోవ రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు శిశువులు బాలింతలు గర్భవతులు తీసుకోవలసిన పోషక ఆహారం వ్యాధుల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తలు చికిత్సలు మందులు వాడకం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి అంగన్ వాడి కార్యకర్తలు, శ్యామల, సింధు శ్రీ, రేఖ, రాధిక, మున్ని, తల్లులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి





**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
సమాజంలో ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మంగళంపేట గ్రామంలో నిర్వహించిన "స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళలే శక్తివంతమైన కుటుంబాలకు ఆధారమని, కావున సమాజంలోని ప్రతి ఒక్కరు మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామస్థాయిలో జరుగుతున్న ఈ వైద్య శిబిరాలను అందురూ వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు అభా మరియు ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథక ప్రయోజనాలను వివరించి నమోదు చేశామన్నారు. రక్తపోటు, మధుమేహము, హిమోగ్లోబిన్, సికిల్ సెల్ ఎనీమియా, క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామన్నారు. శిశులకు వ్యాక్సిన్లు వేశామని, గర్భవతులకు, బాలింతలకు వారి సంరక్షణ, పోషకాహారం, కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి, యుక్త వయస్సు బాలికలకు వారిలో కలిగే శారీరక, మానసిక మార్పులు, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శానిటరీ న్యాప్కిన్స్ వినియోగం గురించి ఆరోగ్య విద్య భోధించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మంగళంపేట గ్రామ సర్పంచ్ మధు, నాయకులు గోపాల్, రామ్మూర్తి, ప్రభాకర్, రియాజ్, సయ్యద్ బాషా, మురళి మోహన్, సూరి, సూర్యనారాయణ, నరసింహ పంచాయతీ కార్యదర్శులు నాగరాజ, శివ శంకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది శ్రీదేవి, చంద్రయ్య, ప్రమీల, పురుషోత్తం, ప్రత్యూష, సుబ్బలక్ష్మీ, సచివాలయం, అంగన్వాడీ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు అందే విద్యను
## ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం



**పీలేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 19:**
అన్నమయ్య జిల్లా పేదల పిల్లలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతో ఒకే సారి17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత మాజీముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. ప్రజలకు లాభం చేకూర్చాల్సిన ప్రభుత్వ ఆసు పత్రులు, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రైవే టీకరణ జీవో పేదలకువిద్య, వైద్యందూరం చేసే కుట్రేనని అన్నారు. వెంటనే ఆ జీవోను రద్దు చేసి, ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర, చక్రధర్, ఆనంద్, ద్వారకనాథరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, భువనేశ్వర్‌రెడ్డి, షాకీర్, దావూద్, విక్టరీ వెంకటరమణారెడ్డి, రవి చంద్రారెడ్డి, నరేష్, లోకనాథం, మునీర్, అబిద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎ.పి. స్టేట్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా రఫీ

### ఏపీ స్టేట్ మైనార్టీ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక
### మానవ హక్కులతో ప్రజలను చైతన్యవంతులు చేస్తా..
### ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కాణిపాకం మురళికి కృతజ్ఞతలు

**తిరుపతి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 19 :**



ఇండియన్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ సెల్ ఎ.పి.స్టేట్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా తిరుపతి టిడిపి మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు. ఇండియన్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ సెల్ రాష్ట్ర కార్యాలయం నందు ఆల్ ఇండియా అధ్యక్షులు మురళి ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కమి టీలో ఎ.పి.స్టేట్ మైనారిటీ నూతన అధ్యక్షు లుగా షేక్ మహ్మద్ రఫీ, నూతన ఎ.పి.స్టేట్ జనరల్ సెక్రటరీగా షేక్ మస్తాన్‌ని ఎన్నుకన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అధ్యక్షులు డా.కాణిపాకం మురళి మాట్లాడుతూ ఈ కమిటీలో ఎన్నికైనవారు మానవ హక్కుల గురించి వారు తెలుసుకుని అవగాహన కార్యక్ర మములు జరపా లని కోరారు. ఉచిత మెడికల్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు జరిపిం చాలని సూచించారు. నూతనంగా ఏపీ స్టేట్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నగర జిల్లా కమిటీలు వేసి మానవ హక్కులను ఉపయోగించు కొనుటలో ప్రజలను చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. తమకు అవకాశం కల్పించిన ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కాణిపాకం మురళికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.పి. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకణాల వినోద్ కుమార్, తిరుపతి నగర ప్రెసిడెంట్ ఎస్.దేవిప్రసాద్ పాల్గొన్నారు.

### కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో
## స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19:**
అన్నమయ్య జిల్లా మహిళలు, చిన్నపిల్లలు ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఆనం దంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్ పిలుపునిచ్చారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించు, కొని ప్రారంభమైన ఆరోగ్య శిబిరాలు శుక్రవారం కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయన స్వస్థ నారి సశక్త్ పరివారం అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానిమోడీ పుట్టినరోజును పురస్కరించు కొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఆశాలత, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఉదయ్ కిరణ్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శశికుమార్ రాజు, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ వెంకటేష్, దంత వైద్యులు డాక్టర్ జబీన్‌లు ఫిజియోథెర పిస్ట్ మురళి స్టాఫ్ నర్సులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### రేణిగుంట పంచాయతీ పరిధిలో అక్రమ కట్టడాలపై
## ఉక్కు పాదం మోపిన ఈఓ మాధవి






**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 19 :**
రేణిగుంటపట్టణంలో పంచాయతీ పరిధిలో పెరుగుతున్న అక్రమనిర్మాణాలపై చర్యలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పట్టణంలోని పోస్ట్ ఆఫీసు వీధిలో కాలువపై నిర్మించిన రేకుల షెడ్‌ను తొలగించారు. కేవలం రేకులషెడ్‌లే కాకుండా, భవనాలకు అనుబంధంగా అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలపై కూడా పంచాయతీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఒక భవనానికి అను బంధంగా నిర్మించిన లిఫ్ట్ కట్టడాలను రెండు రోజుల్లో తొలగించాల్సిందిగా కబ్జాదారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యల్లో పంచాయతీ సిబ్బందితో పాటు ఈఓ కూడా పాల్గొనడం ప్రత్యేకం. అక్రమ కబ్జాలు చేయకుండా ప్రజలు జాగ్రత్త పడాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143